# పాపం! మూర్తి



ఎ.ఆర్.రావ్

“మీరు చాలా మారిపోయ్యారండీ! మన పెళ్ళయిన కొత్తలో రాము మ్మిరో అన్నా రోజూ సాయంత్రం బైటికి లాక్కుపోయేవారు. అలాంటిది ఇప్పుడు నేను మిమ్మల్ని లాక్కు రావాల్సొస్తోంది. బొత్తిగా ఇలా తయారయారేమిటండీ!” అంది మిసెస్ మూర్తి ఎగ్జిబిషన్‌లో కడుగు పెడ్తూనే ఏదో లోకంలో కడుగుపెడ్తూన్నట్టు మొహం పెట్టి.

“అది అప్పటి సర్దా...” నవ్వాడు మూర్తి.

ఆ సర్దా, హుషారు, హడావుడి— అప్పటి రోజులు అతని కళ్ళలో మెదిలాయ్.

‘నిజమే! తనకు తెలీకుండానే తన ధోరణిలో మార్పు వచ్చేస్తోంది.’’

“ఏమిటాలోచిస్తున్నారు నడవండి.”

“ఆ! ఏం లేదు. నువ్వు డైలాగ్సు అంటూంటేనూ...”

“సర్లెండి! మొదటి కొచ్చింది వ్యవహారం...” మూతి మూడు భంగిమల్లోకి మార్చి నాలుగడుగులేసింది.

వెనకాలే నడుస్తూ చుట్టూ దృష్టి సారించాడు మూర్తి.

ఎగ్జిబిషన్ వాతావరణం అతని దృష్టి నాకర్షించింది.

“అప్పుడప్పుడిలా జనంలోకి రావాలి! ఏమిటింత రష్‌గా వుంది? ఓహో! ఇవ్వాళాది వారం గదూ! ఒకళ్ళ నొకళ్ళు రాసుకుంటూ, తోసుకుంటూ పోతున్నారు జనం హడావుడి పడిపోతున్నారు ఊరిదే వింత మనుషుల్లు, కొత్త కొత్త రంగులు. లేని హంగులు తెచ్చి పెట్టుకొని గూడా తరలి వచ్చారు. రకరకాల ఫేషన్లు—అదో ఫేషన్ పెరేడ్‌లా వుంది.

ఫేషన్లు వేసిన వెర్రి తలల్ని జనం ప్రదర్శిస్తూంటే ఎగ్జిబిషన్ నాళ్ళు నాళ్ళకి తోచినవి ప్రదర్శిస్తున్నారు— రెండూ ఎగ్జిబిషన్లే; సరిగా చూస్తే... అందుకే బావుంది. ... చూడ ముచ్చటగా వుంది. ఒక పాయింట్ దగ్గరాగి తలెత్తి పరికించి చూస్తే భలేగా వుంది! సినిమాలో రాక్షసుడు అర్జంటుగా నిర్మించిన మాయానగర్‌లా వుంది. ఎన్ని లైట్లు? పట్టపగల్లాగుంది.


ఇప్పుడర్థమైంది మూర్తికి దేశంలో విద్యుచ్ఛక్తి ఎక్కడ వృధా అవుతోందో!

“ఆగి పోయారేం! నడవండి” అంది మిసెస్ మూర్తి.

“పద, పద.”

ఎడంచేతి వైపున అన్నీ వరసగా బట్టల కొట్లు— రకరకాల బట్టలు కడితే ఎలా వుండేదీ, విప్పితే ఎలా ఉండేదీ, మడత పెడితే ఎలా వుండేదీ చెప్తున్నాయి షోకేసులు.

కుడిచేతి వైపున పిల్లల్ని కనవద్దని ప్రభుత్వం వారి సలహాలు, హెచ్చరికలు. కాన్పులు, కుష్ఠువ్యాధులు ఎలా




# పాపం! మూర్తి

వచ్చేదీ తెలుపుతూన్న చిత్ర పటాలు. అవే కాక అంగనైకల్యం, సుఖవ్యాధులు— ఈ రకమైన శిబిరాలు.

"ఇక్కడ గూడా ఇవ్వేనా! భగవంతుడా! కాస్సేపయినా వాటిర్ని మర్చిపోనివ్వరన్న మాట!"

వాటి పక్క— దగ్గు, పడిశం, గొంతు నొప్పి, వంటి నొప్పులు, తలనొప్పి 'వచ్చినా వర్లేదు మేం వున్నాం'— అని భరోసా ఇచ్చే మందుల కంపెనీలవారి దుకాణాలు...

"సారీ!" అని ఫెళ్ళున ఢీకొట్టి, హడావుడిగా కళ్ళింత చేసుకుని తప్పిపోయిన తన ప్రియుణ్ణిగామోను వెతుక్కుంటూ వెళ్ళిపోయిందో పొదుపుగా బట్టలు కట్టుకొన్న యువతి!

భుజం నేత్తో రాసుగున్నాడు మూర్తి— అప్రయత్నంగా అతనికి నవ్వొచ్చింది— ఎందుకోకాదు, వెళ్ళినామె ఆదుర్దా చూసి!

"ఏమండీ! ఆ చీర చూశారా! ఎంత బావుందో!" అంది ఓ కొట్టు దగ్గర తక్కున ఆగిపోయి మిసెస్ మూర్తి.

"భగవాన్! తనేదైతే జరక్కూడదను కుంటున్నాడో అదే జరిగింది. ఇప్పుడెలాగ?" నెలాఖరు నెత్తిమీద మొట్టింది.

"ఏ చీర?" సంభాళించుకుని నెమ్మదిగా అడిగాడు.

"అదండీ! హేంగ్ చేసిన వాటిలో... తెల్లదానిమీద మల్లె మొగ్గలు... నల్ల బార్డరు... ఆ చీర... ఎన్నాళ్ళబట్టో చూస్తున్నాను అలాంటి చీరకోసం..." అంది మిసెస్ మూర్తి కళ్ళు చేపల్లా గంతులేయించి.

ఆ చీరలో అంత ప్రత్యేకతేమీ కన్పళ్లేదు మూర్తికి. 'మామూలుగా ప్రతి షాపులోనూ కనపడే చీరలాంటిదే... ఆవిడగారు అంతగా సర్దాపడుతున్నప్పుడు కొనకపోతే తప్పు క్షమించదు. కొంటే పర్సు క్షమించదు. ఈ నెల్లో అనుకోని అవాంతరాలు వచ్చిపడ్డాయ్. నాన్న రాస్తే యింటికి కొంత పంపాల్సొచ్చింది. ఇంకా పది రోజులు గడవాలి. ఏం రోజులో యివి! ఇద్దరూ సంపాయిస్తున్నా డబ్బు ఆవిరైపోతోంది.'

"ఇప్పుడు కాదు. తర్వాత చూద్దాంలే.. పదు..." అన్నాడు.

అతని గొంతులో భావం ఆమెకు అవగతమైంది: ఇంకేం మాట్లాడలేదు. అప్పటిదాకా ఆమె కళ్ళలో తొణికిసలాడిన ఉత్సాహం మరి కన్పడలేదు. తల దించుకుని మెల్లిగా మూర్తిని అనుసరించింది.

ఆ విషయం గ్రహించకపోలేదు మూర్తి. కాని ఏం చేస్తాడు? గ్రహించనట్టే ఊరుకున్నాడు.

"హల్లో! మిస్టర్ మూర్తి!" వాళ్ళాఫీసులో పనిచేసే ఆంజనేయులు అంగదుడ్లా వచ్చి చెయ్యందుకున్నాడు.

"ఏమిటి సతీసమేతంగానా!"

"ఏలా అనుకున్నావేమిటి?" 'అయినె వాళ్ళావిడతో తప్ప బైటికి రాడు.'

"ఇ హి..." పళ్ళికిలించాడు ఆంజనేయులు.

"ఈయన ఆంజనేయులుగారని మా ఆఫీసులో" పరిచయం చేశాడు భార్యకి.

"నమస్కారమండీ."

"నమస్తే..."

ఏదో ఆలోచిస్తూ క్రిందకు చూసిన మూర్తి కళ్ళు చురుగ్గా పనిచేశాయ్! అతని దృష్టి నేదో ఆకర్షించింది. నేల మీద మెరుస్తూ. స్ప్రింగులా వొంగుని దాన్ని తీసి జేబులో వేసుకున్నాడు. హడావుడిగా చుట్టూ చూశాడు. 'ఎవరూ తన్ని గమనించలేదు. హమ్మయ్య! ఎవరూచూడ్లేదు.'

ఏమిటన్నట్టు చూశాడు ఆంజనేయులు.

"నడవండి అలా వెళ్దాం. ఎందుకీ నుంచోడం..." ఆంజనేయులు భుజంమీద చెయ్యేసి నడక సాగించాడు మూర్తి.

'వీడు తన్ని గమనించాడా! వీడి మొహం వీడో మాలోకం. వీడిలో అంత చురుకు పాలుంటే ఈపాటికి ప్రమోషనే వచ్చును.'

చటుక్కున భార్యవేసి తిరిగాడు మూర్తి.

'ఏమిటండీ' అన్నట్టు చూసింది ఆమె.

"అలా వెళ్ళి కాఫీ తాగుదామా!"

"ఊ"

"రావోయ్ ఆంజనేయులూ!"

"నే ఇప్పుడే తాగాను. మీరు వెళ్ళిరండి. నా కర్చీఫంటు పనుంది వస్తాను." అంటూ సెలవుతీసుకుని వెళ్ళిపోయాడు ఆంజనేయులు.

మూర్తి దంపతులు కాఫీ హోటల్లోకి దారి తీశారు.

'మూర్తికి చాలా ఉత్సాహంగా వుంది. ఇందాక తనకు దొరికిన వస్తువు పదే పదే

ళ ముందు మెదిలింది ఓ ఇలాంటి మంగళ సూత్రం తలలో ఓ బిళ్ల! ఎవరో అమాయకు రాలు, అజాగ్రత్తగా పారేసుకుంది. ఇన్ని వందల, వేలమందిలో ఎవరని తను వెతికి పట్టుకోగల్డు. అంచేత దీంట్లో తనతప్పేం లేదు. తనకంట బడ్డది, తనకు దొరికింది తను తీసుకున్నాడు.'

''ఏంకావాలి ?'' దేవుడ్లా ప్రత్యక్ష మైయాడు సర్వరు.

సీటులో వెనక్కి జార్గాపడి, జేబులో తనకు దొరికిన వస్తువు మీద బలంగా చెయ్యి అని, దర్జాగా స్వీటు, హాటు, కాఫీ ఆర్డరు చేసాడు మూర్తి.

'అసలు తనకు దొరికింది బంగారు వస్తువేనా! ఈమధ్య గోల్డు కంటే గోల్డు కవరింగు వస్తువు లెక్కువైపోయాయి గద! కాదు కాదు, ఈ దేశం ఎంత దరిద్రగొడ్డు దేశమైనప్పటికీ, మంగళసూత్రాలు గూడా గిల్టువి ధరించేంత దరిద్రం రాలేదు. అంచేత ఏం సందేహం లేదు. తనకు దొరికింది అసలు సిసలైన బంగారమే. మలాగ్గా అరకాను పైచిలుకుంటుంది. అంటే తేలిగ్గా రెండువందలు. అంటే ఈ వెళ్లో ఖర్చెక్కువైనా రెండువందలు లాభమే. బానేవుంది. ఏమిటోయ్మూర్తీ! లేటుగా వచ్చినా లక్కని తొక్కొచ్చావ్? అప్రయత్నంగా మూర్తి పెదవుల మీద చిరునవ్వు చోటు చేసుకుంది.

''ఏమిటాలోచిస్తున్నారు? కాఫీ తీసుకోండి.'' అంది మిసెస్ మూర్తి.

కాఫీలు పూర్తిచేసి బిల్ చెల్లించి బైటపడ్డారిద్దరూ...

''ఏం...ఆ చీర తీసుకుందామంటావా? అంతగా నచ్చిందా! అయితేపద.'' అన్నాడు మూర్తి భార్యతో.

చిత్రంగా చూసింది మిసెస్ మూర్తి 'ఇందాకనేగా వద్దన్నారు; మళ్లి ఇలాఅంటా రేమిట'న్నట్టు.

ఆమె మొహం చూస్తే నవ్వొచ్చింది మూర్తికి. భార్య మొహంలో క్వొశ్చన్ మార్కు అలాగే వుంచాలనుకున్నాడు. మౌనంగా ఇందాకటి బట్టలకొట్టువేపు దారి తీశాడు.

ఎదురుగా ఓ షాపులో ఫలానా కంపెనీ వారి బ్లేడ్లు ఎన్ని షేవ్‌లు వస్తాయో వివరిస్తున్నారు అందమైన అతివలు. అటో అడుగేసి రెండు పాకెట్లు కొన్నాడు మూర్తి.

మరో పదడుగులేసి ఇందాకటి బట్టల షాపులో జొరబడ్డాడు. ''ఆ చీర.. అదికాదు ... ప్రక్కది ... పాక్‌చెయ్యండి'' అన్నాడు హడావుడిగా.

''ఎంత ?''

''96-95 పై.''

'ఏడిసినట్టుంది. తొంభైఏడవేడ వచ్చుగా!'

మౌనంగా బిల్ చెల్లించి పాకెట్ చేతిలోకి తీసుకుని గర్వంగా భార్య చేతిలో వుంచాడు.

చిరునవ్వు నవ్వింది మిసెస్ మూర్తి.

'హమ్మయ్య!' తేలిగ్గా నిట్టూర్చాడు. ఓ వంద పెట్టి చీరకొన్న తనకు వచ్చిన నష్టమేమీలేదు. ఇంకా వందలాభమేగాని.'

''పద పద, వెళ్లిపోదామా ఇంటికి.'' వాచీ చూసుకున్నాడు తొమ్మిది దాటింది.

ఆమెకు తన మాటలు వినపడ్డంలేదు. ఆమెదృష్టి ఎటోవుంది.

''ఏమండీ! జైంట్‌వీల్ ఎక్కుదామా!'' స్కూలుపిల్ల ఐస్‌క్రీంఅడిగినట్టు అడిగింది.

''ఏమిటి మనమా! చాల్లే! మరీ చిన్నపిల్లలైపోతున్నావ్. పదు''

''అది కాదండీ! అందరూ చిన్నపిల్లలే ఎక్కుతారేమిటి చూడండి ఎంతమంది పెద్దవాళ్లు ఎక్కారో.''

ఎదురుగా దృష్టి సారించాడు మూర్తి. నిజమే అక్కడున్నది అందరూ జంటలు, కొత్తకొత్త జంటలు, లోకంలో సర్దాలన్నీ కాగడాపేసి వెతికి పట్టుకుని తీర్చేసుకోవాలనే ఆరాటంలో వున్న జంటలు — ఊహల ఉయ్యాలలుతప్ప తనూఎప్పుడూ ఎక్కలేదు. ఓమాటు ఎక్కితే పోలే! ఇప్పుడు ఈఒక్క కోరిక తీర్చకపోతే, ఈవిడగారుషష్టిపూర్తి దాకా సాధిస్తూనే వుంటుంది. మెల్లిగా జైంట్ వీల్ కేసి దారి తీశాడు మూర్తి.


అప్పటి దాకా తిరిగిన జైంట్‌వీల్ కీచు కీచుమని శబ్దం చేస్తూ ఆగింది. గాలిలో ఊయల లూగిన జంటలన్నీ నవ్వుకుంటూ వాస్తవం నేలమీదకు దిగుతున్నారు. ఒక్కొక్కరే మళ్లీ ఎక్కుతున్నారు. మూర్తి దంపతులు గూడా ఎక్కి ఓ తొట్టిలో కూర్చున్నారు ఒక్కొక్కరే ఎక్కుతూంటే నెమ్మదిగా వాళ్లెక్కిన తొట్టి పైకి పోయింది. క్రిందకు చూశాడు మూర్తి. అంత ఎత్తు నుండి క్రిందకు చూస్తుంటే అదోలా వుంది. ఎగ్జిబిషన్‌లో దీపాలన్నీ విరబూసిన పువ్వుల్లా వ్రేలాడుతున్నాయ్. నీలాకాశంలో తారకల మధ్య చంద్రుడు చేరువైనట్టు కన్పిస్తున్నాడు.

చక్రం తిరగడం మొదలెట్టింది.

రయ్‌మని క్రిందకు వచ్చారు.

'చక్రం పైకి వెళ్తూంటే పర్వేదుగాని క్రిందకు దిగుతూంటే అగాధమైన లోయ లోకి పడిపోతూన్నట్టుంది. గుండెకాయ జారిపోతూన్నట్టుంది. చక్రం కిందకు దిక్కుండా వుంటే బాగుండ్ను. కాని దిక్కుండా ఎలా వుంటుంది. ఎలా పైకి వెళ్లిందో అలాగే దిగుతుంది. ఎంత ఎత్తు పైకి వెళ్లిందో అంత లోతుకే క్రిందకు దిగుతుంది. అది చక్రం కాబట్టి! అది దాని ధర్మం' 'జీవితంలాగే జైంట్‌వీల్‌కి కొన్ని ధర్మాలున్నాయేమో మూర్తి!' మూర్తి ఎదర రాడ్‌ని గట్టిగా పట్టుకుని కూర్చున్నాడు. మిసెస్ మూర్తి భయంతో మరీ చేరువైపోయింది.

'ఇంకెంత ఓ నిమిషం ఓ సెకన్లో చక్రం ఆగిపోతుంది.'



# వారఫలం

మహేష్

**12–1–1979 శుక్రవారం మొదలు**
**18–1–1979 గురువారం వరకు**

మేషం :– వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగి మోటాలు తగవు. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృషభం :– రావలసిన డబ్బు అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేస్తారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

మిధునం :– మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు

కర్కాటకం :– ఫలితంలేని శ్రమ కలుగుతుంది మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి వ్యతిరేకమైన వార్తలను వింటారు.

సింహం :– వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో మీ కాలూకు కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వస్తువులు పోవచ్చును చికాకులు యేర్పడతాయి. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :– అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

తుల :– నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రావలసిన డబ్బు అందుతుంది. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

వృశ్చికం :– సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వృత్తిలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో ప్రయాణాలు ఫలిస్తాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది. స్త్రీలకు–

ధనుస్సు :– భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. వారంమధ్యలో చికాకులుయేర్పడతాయి. ఆందోళన కలుగుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుండదు. విలాస వస్తువులు కొంటారు.

మకరం :– మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. ప్రయాణాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. స్త్రీలకు–కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

కుంభం :– ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. అనవసరమైన సందేహాలకు గురికాగలరు. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు–ఆరోగ్యం బాగుంటుంది. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

మీనం :– మీ మంచి తనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. స్త్రీలకు–బంధుమిత్రులను కలుసుకొంటారు వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

---

# పాపం! మూర్తి

ఒకటి... రెండు... మూడు.

క్షణం మెల్లిగా ఆగింది.

ఒక్కొక్కరే దిగుతున్నారు. మూర్తి దంపతులు గూడా నేలమీద కాలు మోపారు.

"నడు. నడు."

"అబ్బా! చాల భయమేసిందండీ!" అంది మిసెస్ మూర్తి.

"మరెందుకెక్కావ్?"

"చాల్లెండి అదో థ్రిల్" అంటూ నడవకా నాలుగడుగులేసిన మిసెస్ మూర్తి ఆగిపోయింది.

"ఏమండీ!" అంది మాటలో పడి పోతూన్నట్టు గగ్గోలుగా!

"ఏమిటి? ఏమైంది?"

"మంగళసూత్రాలు జారిపోయాయండీ! ఇప్పుడే తాడు గూడా జారి పోతూంటే చూసుకున్నాను."

"ఏమిటి? మంగళసూత్రాలు పీవి పడి పోయాయా!"

'బాప్‌రే! ఇందాక తనకు దొరికింది తన భార్య మంగళసూత్రమే నన్నమాట! ఒకటి తనకు దొరికింది మరి రెండోది? ఇంకెక్కడుంటుంది. ఇది తనకు దొరికే గంటవుతోంది. ఈపాటికి ఎవరికో దొరికే వుంటుంది.'

'తనిందాకట్టుంచి ఏవి ఊహించాడు? ఎన్ని అంచనాలు వేశాడు? భార్యని ఎంత పస్పెన్సులో పెడ్దాం అనుకున్నాడు. ఎంత దురదృష్టం? ఎంత నష్టం?... తనెంత లాభం అనుకున్నాడో అంతనష్టం. అన్నిటికంటే గొప్ప అదృష్టం మూడు కాసుల బరువున్న సూత్రాల తాడు పోలేదు. అదే సుగుణం.'

'అసలిది తన పొరబాటే! తనకు మంగళసూత్రం దొరకగానే, నిజాయితీగా బాధ్యతాయుతమైన పౌరుడిగా, ఆ విషయం తను ఎగ్జిబిషన్ నిర్వాహకులకు చెప్పి, మైక్‌లో ఎనౌన్సు చేయించే ప్రయత్నం చేసి వుంటే, తన భార్యగూడా మంగళసూత్రాలు తడుముకొని, తన మంగళ సూత్రాలు పోయాయని తెల్సుకునే అవకాశం వుండేది.'

'మైక్‌లో ఎనౌన్సు చేయిస్తే ఒకవేళ రెండో మంగళసూత్రం ఎవరికైనా దొరికినా తెచ్చిఇచ్చి వుండేవారేమో! తనా ప్రయత్నమేమీ చేయలేదు. దొరికింది గప్‌చిప్‌గా దాచేద్దామనీ, భార్యను సస్పెన్సులో పెట్టి ఇంటి కెళ్లాక చెప్దామనీ పెద్ద ఆలోచన చేశాడు. 'చివరకు అదేవన్ను సస్పెన్సులో పెట్టి కొసమెరుపు మెరిపించింది–'

"ఏమిటాలోచిస్తున్నారు? పోలీసు రిపోర్టిద్దాం నడవండి" అంది మిసెస్ మూర్తి.